# పోలేరమ్మను దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : దగదర్తి మండలంలోని తడకలూరు గ్రామంలోని శ్రీ పోలేరమ్మ అమ్మవారిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి దర్శించుకున్నారు. పోలేరమ్మ తల్లి 9వ వార్షికోత్సవ కార్యక్రమం తడకలూరు టీడీపీ నాయకుడు జలదంకి శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవి కుమార్ చౌదరి, దగదర్తి మండల పార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 9 ఆగస్టు, 2025 4 పేజీలు


# నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజైన చేనేత వస్త్రాలను ధరించి చేనేత రంగానికి చేయూత ఇవ్వాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు మండలం పాటూరులో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి చేనేత కార్మికులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా తయారు చేసిన నూలు పోగులతో చేసిన మాలవేసి తమ అభిమానం చాటుకున్నారు. మురళి అనే చేనేత కార్మికుడు అనారోగ్యంతో బాధపడుతు న్నాడని తెలుసుకొని ఇంటికెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సమాజంలో వివిధ వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తూ ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడుచేసిన ప్రతి హామీ అమలు చేస్తున్నారన్నారు. మ్యాన్యువల్ మగ్గాలున్న కుటుంబాలకు 200 యూనిట్లు, మరగ్గాలున్న చేనేత కుటుంబాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ నేటి నుంచే అమలులోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాస్టర్ వీవర్స్ కు ఆర్థిక సహాయం అందించేందుకై కొత్తగా 45 చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేస్తే ఒక్క కోవూరు పరిధిలోనే 3 సొసైటీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 76లక్షలతో మంజూరైన"పాటూరు-గుమ్మలదిబ్బ " మిని క్లస్టర్ ద్వారా పాటూరు, గుమ్మలదిబ్బ గ్రామములలో దాదాపు 200 కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతున్నదన్నారు. తొలి విడతగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల నిధులు విడుదల అయ్యాయన్నారు. 2015 చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనన్నారు. గతంలో చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను ఆప్కో ద్వారా కొనుగోలు చేసేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు నేడు చేనేత వస్త్రాల పై వున్న 5 శాతం జీఎస్టిని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా అంగీకారం తెలపడం పట్ల ఆమె చేనేత కార్మికుల పక్షాన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియచేసారు. నూలు పోగులతో అద్భుతాలు ఆవిష్కరించే మన నేతన్నల విభిన్నమైన చేనేత డిజైన్లకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చే దిశగా ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, వీవర్స్ శాలపేరిట మార్కెటింగ్, డిజైన్ ఇన్నోవేషన్, ఈ-కామర్స్ ద్వారా చేనేత రంగానికి తోడ్పాటు అందించేందుకు మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అందచేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మారుతున్న ప్రజల అభిరుచులకు అనుగుణంగా చేనేత ఉత్పత్తుల్లో కొత్తదనం తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి చేనేత కార్మికులకు సూచించారు. చేనేత రంగానికి బాసటగా నిలుస్తూ నేతన్నల జీవితాలలో వెలుగులు నింపేడుకు కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడికి అండగా నిలవాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. సంపన్నులు పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేసారు. పి-4 కార్యక్రమంలో భాగంగా బుచ్చి మండలంలోని రామచంద్రాపురం ఎస్టీ కాలనీని దత్తతతీసుకొని విపిఆర్ ఫౌండేషన్ తరుపున అభివృద్ధి చేస్తున్నట్టు ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, పెన్నాడెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, స్థానిక టిడిపి నాయకులు ఆదాల శివారెడ్డి, గునపాటి రవీంద్ర రెడ్డి, చేనేత సంఘ నాయకులు వంశీకృష్ణ, పులి సురేష్, పెండెం వెంకట శేషయ్య, బాలకృష్ణ, సంధ్య, జగదీష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పినాకిని పార్క్ మూడు నెలలలో అభివృద్ధి : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రానున్న మూడు నెల కాలం పరిధిలో 52 డివిజన్లోని పినాకిని పార్కు ని పొట్టె పాలెం వరకు అభివృద్ధి పరిచి 45,46, 48, 49 డివిజన్ ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిపొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘాట్ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంక్రీట్ వాల్ ఏర్పాటు పురోగతిలో ఉన్నదని తెలిపారు. అదేవిధంగా పార్కులో బోట్ షికార్ తో పాటు వాటర్ స్పోర్ట్స్ ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయడానికి చర్య చేపట్టడం జరిగిందన్నారు. రంగనాయక స్వామి టెంపుల్ లో పూజారులు తెలిపిన విధంగా నీరు నిలబడకుండా ఉండే విధంగా ఐదు లక్షల రూపాయల లోపు పనులున్నాయి సోమవారం నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. పట్టణంలో డ్రైనేజీ,త్రాగునీటి పనులకు 165 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా రంగనాయకుల స్వామి గుడిలో అన్నిచర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, ఆలయ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషన్2.0 లబ్ధిదారుల గుర్తింపు కోసం

# ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను తెచ్చింది వాస్తవమేనా?

## - లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషన్ 2.0 కింద లబ్ధిదారుల గుర్తింపు కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు.పోషన్ ట్రాకర్ యాప్‌లో ఆధార్‌ఆధారిత ప్రామాణీకరణలో ఎదురవుతున్న ఇబ్బందులు, గ్రామీణ,గిరిజన ప్రాంతాలలో నెట్‌వర్క్ సమస్య వంటి అంశాలపై ఆరా తీశారు. యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్న పిల్లల ఫోటోల వల్ల పిల్లల గోప్యతపై వివరాలు కోరారు. అలాగే టేక్ హోమ్ రేషన్ అమలుపై పలు ప్రశ్నలు వేశారు. ప్రభుత్వం ఎఫ్‌ఆర్ఎస్ నిబంధన అమలును నిలిపివేయాలని సమీక్షించాలని నిర్ణయించిందా అని వివరాలు ఆరా తీశారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోషకాహార లోపం సవాళ్లను అధిగమించడానికి 15వ ఆర్థిక సంఘం సూచనలతో అంగన్‌వాడీ సేవలు, పోషన్ అభియాన్ సేవలు పోషన్ 2.0 కింద విలీనం చేయబడ్డాయన్నారు. ఇందులో నమోదు చేసుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని చెప్పారు.ఈ మిషన్ కింద జాతీయ ఆహార భద్రతా చట్టం షెడ్యూల్-2లో ఉన్న పోషకాహార నిబంధనలకు అనుగుణంగా పోషకాహారం అందించబడుతుందని చెప్పారు. ఈ నిబంధనలు జనవరి 2023లో సవరించబడ్డాయని, పాత నిబంధనలు ఎక్కువగా కేలరీల-నిర్దిష్టంగా ఉండేవని, అయితే, సవరించిన నిబంధనలు నాణ్యమైన ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు సూక్ష్మపోషకాలను అందించేలా తీర్చిదిద్దినట్లు వివరించారు.ఇక ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ మాడ్యూల్ ను మొదట ఆగస్టు 2024 నెలలో పైలట్‌గా అమలు చేయబడిందని, అనంతరం డిసెంబర్ 2024లో దేశం అంతటా ఐచ్ఛిక ప్రాతిపదికన అమలు చేశామన్నారు. అప్పటి నుండి, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సిబ్బందికి ఆధార్ డేటాబేస్‌తో ముఖ గుర్తింపును నిర్వహించడానికి శిక్షణ ఇచ్చామన్నారు. అనంతరం జూలై 1, 2025 నుండి ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను అమలులోకి తెచ్చామన్నారు.ఎఫ్ఆర్ఎస్ మాడ్యూల్ పోషన్ ట్రాకర్ అప్లికేషన్‌లో భాగంగా అభివృద్ధి చేయబడిందని, లబ్ధిదారుడి స్థితిగతులను అంచనా వేసేందుకు ఈకేవైసీ కూడా నిర్వహిస్తారన్నారు. ఇది ఒకసారి మాత్రమే జరుగుతుందని చెప్పారు.నెలవారీ ప్రాతిపదికన టేక్-హోమ్ రేషన్ ప్రయోజనాలను పొందడానికి, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మోడ్‌లో ఫేస్ మ్యాచింగ్‌ను నిర్వహించవచ్చని,పదేపదే ఈకేవైసీ అవసరం లేదన్నారు. తక్కువ డిజిటల్ కనెక్టివిటీ ఉన్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని ఆఫ్‌లైన్ మోడ్ ఫీచర్ ను అభివృద్ధి చేశామని, తక్కువ ఎండ్ వెర్షన్ ఫోన్‌లకు కూడా ఫేషియల్ రికగ్నిషన్ ఫీచర్ అమలు అవుతుందని సమాధానం ఇచ్చారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బాల్ ఆధార్‌లో ఎటువంటి బయోమెట్రిక్ డేటా ఉండదు కాబట్టి 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న పిల్లలకు, తల్లి/తండ్రి/సంరక్షకుల ఫేస్ రికగ్నిషన్ చేయబడుతుందన్నారు. ఆగస్టు 5, 2025 నాటికి, టేక్ హోమ్ రేషన్ కోసం నమోదు చేసుకున్న 4.91 కోట్ల మంది అర్హతగల లబ్ధిదారులలో 3.69 కోట్ల మంది లబ్ధిదారుల ఫేస్ క్యాప్చరింగ్, ఈకేవైసీ పూర్తయినట్లు వివరించారు.పోషన్ 2.0 వ్యవస్థలో వివిధ డేటా రక్షణ భద్రతా చర్యలు పాటిస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. లబ్ధిదారుని డేటా రక్షణ ప్రోటోకాల్‌లకు లోబడి ఉంటుందని చెప్పారు. ముఖ ధృవీకరణకు సంబంధించిన అన్ని అభ్యర్థనలు, ప్రతిస్పందనలు తర్వాత ఎన్‌క్రిప్ట్ అయి ట్యాంపరింగ్ కాకుండా సురక్షితంగా ఉంటుందన్నారు. ఉపయోగించే డివైజ్‌లో ఎలాంటి చిత్రాలు లేదా డేటా శాశ్వతంగా నిల్వ చేయబడదని స్పష్టం చేశారు. లబ్ధిదారుల డేటా బహిరంగంగా అందుబాటులో ఉండదని, కేవలం ధృవీకరణ కోసం అధికారిక సిబ్బందికి అందుబాటులో ఉంటుందన్నారు. పోషన్ ట్రాకర్ అప్లికేషన్‌ను సాధారణంగా అంగన్‌వాడీ వర్కర్లు ఉపయోగిస్తారని, ఇతరులకు దీనితో ఎలాంటి ప్రమేయం ఉండదని వివరించారు.

## అక్రమ గ్రావెల్ రవాణా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని పెన్నబద్వేలు గ్రామంలోనీ సర్వే నంబర్ 115లో 545 ఎకరాల కొండతిప్ప ప్రభుత్వ భూమి ఉంది. అయితే తిప్ప వద్ద ఇటీవల అర్థరాత్రులు అక్రమ గ్రావెల్ రవాణా జరుగుతుంది.తిప్ప వద్ద పెద్ద పెద్ద ప్రొక్లైన్ తో టిప్పర్ల ద్వారా గ్రావెల్ లను తరలిస్తున్నారు. అక్రమార్కుల ధాటికి పొలాలు,స్థలాలు,రాయి, రప్ప ,మట్టి మరియు ఇసుక మండలంలో ఏమి మిగలవని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రిలు మిషన్ శబ్దాలకు గ్రామస్తులు 100కు దయల్ చేసిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది అని స్థానికులు తెలియజేశారు. దర్జాగా బయట వ్యక్తులు పెన్నబద్వేల్ గ్రామంలోని కొందరి సహాయంతో గ్రావెల్ అక్రమ రవాణా చేపడుతున్నట్లు తెలిపారు. ఇవన్నీ తెలిసిన ఏ అధికారి ఇటు వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి కలువాయి మండలంలో జరుగుతున్నటువంటి అక్రమ గ్రావెల్, భూమాఫియాలపై పూర్తిస్థాయిల విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికుల కోరుతున్నారు.

*శంకర తీర్థం మరియు అపర కర్మ క్రతు*

## భవనాన్ని ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలోని పాత శివాలయం వద్ద నూతనంగా నిర్మించిన శివ శంకర తీర్థం మరియు అపర కర్మ క్రతు భవనాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అద్దె ఇళ్లలో ఉండే వ్యక్తులు చనిపోయినప్పుడు వారి మృతదేహాన్ని ఆ ఇంటి యజమాని ఆ ఇంటి వద్ద ఉంచడానికి లేకుండా చేసేవారని, వారికి సరైన ఒక వేదిక లేక పడుతున్న ఇబ్బందులు కూడా తాను గుర్తించి ఒక భవనాన్ని నిర్మిస్తానని ఎన్నికల ముందు హామీ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తాను తలచిన కార్యం శివుని ఆజ్ఞతో ఎంతో మంది దాతల సహకారంతో ఈరోజు ఒక పెద్ద భవనం ఏర్పడటం జరిగిందని తెలిపారు. మృతదేహాన్ని ఉంచుకోవడం, కర్మ క్రతువులు నిర్వహించుకోవడం వంటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన దాతలందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇలాంటి మంచి కార్యక్రమాలు ముస్ముందు మరెన్నో నిర్వహించి కావలి ప్రజలకు మేలు చేకూర్చాలని, ఇలాంటి కార్యక్రమాలకు తగిన సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. దాతలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు.

## కరెంటు స్తంభాన్ని ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలం రాజుపాలెం పరమానంద ఆశ్రమం వద్ద శుక్రవారం గుర్తుతెలియని వాహనం ఢీకొని ప్రధానరహదారి పక్కనే ఉన్న 33కెవీ లైన్ స్తంభం విరిగిపోయింది. వర్షాలు కురిసే సమయంలో ఏ క్షణం అయినా స్తంభం పడిపోయే ప్రమాదం ఉంది. విద్యుత్ శాఖ అధికారుల స్పందించి వెంటనే కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రాఖీ పండుగకు గుంజి రమేష్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర -మనుబోలు: రాఖీ పండుగ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గం లో ఉన్న ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు.. ప్రతి ఒక్క పాపకు, ప్రతి ఒక్క మహిళకు సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గుంజి రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధనం అన్నది ఆత్మీయతలు, అనురాగాల పండుగ అని.. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, రక్షణపరంగా.. మహిళలకు ఎప్పుడూ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. సర్వేపల్లి నియోజకవర్గం అక్కచెల్లెమ్మలందరి దేవుడి ఆశీస్సులు, చల్లని దీవెనలు ఎల్లకాలం లభించాలని కోరుకుంటున్నానని గుంజి రమేష్ తన సందేశంలో పేర్కొన్నారు.

## నేడు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, శ్రీ కృష్ణాలయం కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక అన్వర్ థియేటర్ వద్ద శనివారం మధ్యాహ్నం 12:30గంటలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆలయాల వడ్డీతో కళ్యాణ మండపాలు :సోమిరెడ్డి

విశాలాంధ్ర- ముత్తుకూరు: కృష్ణపట్నం గ్రామంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం, శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయాల డిపాజిట్లకు బ్యాంకుల నుండి వచ్చే వడ్డీతో ముత్తుకూరులో, కృష్ణపట్నం గ్రామంలో రెండు కళ్యాణ మండపాలను నిర్మిస్తామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పండుగ సందర్భంగా కృష్ణపట్నం గ్రామంలోని శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర ఆలయంలో జరిగిన వరలక్ష్మి వ్రతం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. దీంతో ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆయన ఆలయానికి వచ్చిన మహిళలతో, గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ పై రెండు ఆలయాలకు చైర్మన్‌గా కృష్ణపట్నం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మామిడాల సీనయ్యను నియమించడం జరిగిందని త్వరలో పాలకమండలం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కృష్ణపట్నం ఆలయాలకు పూర్వీకులు అనేకమంది భూములను దానం చేయడం జరిగిందన్నారు. 1976లో ఈ భూములను ఎకరా వెయ్యి రూపాయలు పంపిన అమ్మేసి బ్యాంకులో జమచేసి దానితో వచ్చే వడ్డీతో పూజ కార్యక్రమాలు చేయాలని అప్పట్లో అధికారులు సమావేశం నిర్వహించగా ఆలయ పూజారులు అడ్డుకొని ఆ భూములు అలాగే ఉండాలని వాటికి వచ్చే కౌలు ద్వారానే పూజా కార్యక్రమాలు ఉత్సవాలను చేస్తామని చెప్పడంతో అప్పట్లో అధికారులు ఏమి చేయలేక వెన్నుతిరిగారని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రాజెక్టులు రావడంతో ఆ భూములు ప్రాజెక్టులు తీసుకుని వాటికి ఇచ్చిన పరిహారం బ్యాంకులో డిపాజిట్ చేయడంతో దాంతో వచ్చిన వడ్డీతో బంగారం ఇప్పటికే 60 కేజీలు ఉందని, అలాగే 100 కోట్ల రూపాయల డిపాజిట్ కూడా ఉందని, దీనిపై వచ్చే వడ్డీ తో ఆలయానికి ఏదైనా ఆస్తులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని లేకుంటే వడ్డీలో 30% ఇన్కమ్ టాక్స్ కింద వెళుతుందని అందువల్ల ఎలాంటి ప్రయోజనం ఉన్నదన్న విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందువల్లే ముత్తుకూరులో ఈ ఆలయాల నుండి వచ్చే వడ్డీతో ఒక కళ్యాణ మండపం ఏర్పాటుకు ఇప్పటికే స్థల సేకరణ కూడా చేయడం జరిగిందని, ఈ కళ్యాణ మండపం ఏర్పాటు అయ్యాక నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం ఈ ఆలయాల అందులో ఎవరు సందేహం వ్యక్తం చేయాల్సిన అవసరం లేదన్నారు. అలాగే కృష్ణపట్నంలో కూడా స్థల సేకరణ చేసి ఒక కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడటం కంటే వివాహాలు ఈ రెండు కళ్యాణ మండపాలు ఇక్కడే ఏర్పాటు చేస్తే ఈ మండల వాసులకు కృష్ణపట్నం గ్రామస్తులకు అందుబాటులో ఉంటాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగాల శివకృష్ణ, బొనిగి ఆనందయ్య, మామిడాల సీనయ్య, పసుపులేటి గోవిందయ్య,సాయి, వెంకటాద్రి, బాబు, మునుకూరు రవికుమార్ రెడ్డి, పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పబ్బారెడ్డి గోపాలకృష్ణారెడ్డి, బోలిగర్ల శ్రీను, సుంకర శ్రీనివాసులు, శంకర్, పల్లికొండ సీనయ్య, కావలి విజయ్ కుమార్, శోభన్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఘాట్‌ను అభివృద్ధి చేయాలి

*-మంత్రి నారాయణకు వినతి*

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: స్థానిక మూలాపేటలోని శ్రీఇరుకళ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్దనున్న, చెరువు సమీప గణేష్ ఘాట్ ను అభివృద్ధి చేయాలి. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఒంగోలు నారాయణకు, ఆ గణేష్ ఘాట్ అభివృద్ధి కమిటీ నాయకులు వినతి పత్రం అందజేశారు. త్వరలో గణేష్ చతుర్థి, వినాయక చవితి పండుగ రానుందని మంత్రికి కమిటీ సభ్యులు విన్నవించారు. పండుగ సందర్భంగా అనేక కూడళ్ళలో శ్రీ విఘ్నేశ్వర స్వామి విగ్రహాలను పెట్టి పూజిస్తారని, అనంతరం ఈ గణేష్ ఘాటు వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని చేపడతారని వివరించారు. ఈ గణేష్ ఘాట్ వద్ద భక్తుల సౌకర్యాలతో తగు ఏర్పాట్లను చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్. శ్రీనివాస నాయుడు, బిజెపి నాయకులు సురేంద్ర రెడ్డి, ఎస్ నాగేశ్వరరావు తదితరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

## తులసి రెడ్డిని సన్మానించిన పూల నజీర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏపీ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా నియమించబడిన రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసీ రెడ్డిని ప్రొద్దుటూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూల నజీర్ ఘనంగా సన్మానించారు. తులసి రెడ్డి నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నాయకుడని అన్నారు. అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారని, ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు. రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేకు, వేణుగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూల నజీర్‌తో పాటు మహబూబ్ బాషా, మునవర్, ఖాజాపీర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధానికి, ఆత్మరక్షణకు ప్రతీక రక్షాబంధన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విశ్వసోదర సౌభ్రాతృత్వానికి విజయానికి, ఆత్మరక్షణకు, విలువలకు ప్రతీక రక్షాబంధనం అని ఓం శాంతి భవన నిర్వాహకురాలు బ్రహ్మకుమారి శాంతా మరియు సౌజన్యలు తెలిపారు. శ్రావణ శుక్ర పౌర్ణమి సందర్భంగా వారు పలువురు ప్రముఖులకు సంప్రదాయ రీతిలో మొదట ఆత్మస్మృతికి గుర్తుగా తిలకం దిద్ది, ఆరావళి పర్వతాల నుండి తెచ్చిన యజ్ఞోపవీతమైన పవిత్ర రాఖిని, ఆయురారోగ్య ఐశ్వర్యాలకు ప్రతీకగా కట్టి మధుర గుర్తుగా మిఠాయి తినిపించారు. ఈ సంధర్భంగా రాధానగర్‌లోని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి దంపతులకు, కౌన్సిలర్ పిట్టా బాలాజి, గురివిరెడ్డి దంపతులకు, మున్సిపల్ కమీషనర్ సి.రవిచంద్రా రెడ్డి, డీఎస్పీ పి.భావన, వన్‌టౌన్ ఎస్ఐ మరియు లైఫ్ హాస్పిటల్ వైద్యులు వై.చెన్నకేశవ రెడ్డి దంపతులకు బీకే శాంత మరియు సౌజన్యలు రాఖీలను ధరింపచేశారు. కుల, మతాలకు అతీతంగా భారతీయ సనాతన ఆచారాల్లో జరుపుకునే పండుగల్లో విశేషమైనది రక్షాబంధనం అని, విశ్వ మానవ కళ్యాణం కోసం స్త్రీ, పురుష, చిన్న, పెద్ద అందరికి భగవంతుని రక్షణ అవసరమని చెప్పేదే రక్షాబంధనం అని, సంస్కృతి సాంప్రదాయాలతో మిళితమైన రాఖీ పండుగ మానవ సంబంధాలను పటిష్టం చేస్తూ, కుటుంబ బంధాలను బాంధవ్యాలుగా బలపరుస్తుంది అన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తనిఖీ చేసిన

### ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాదికారి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌ను ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.గీత శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి, ఫైర్, బయో మెడికల్ వేస్టేజ్, పొల్యూషన్‌లకు కాల పరిమితి, హాస్పిటల్‌కు వచ్చిన రోగులకు సరైన వసతులు, హాస్పిటల్లో వార్డ్, వాష్ రూమ్స్, మంచినీరు, తగినంత సిబ్బంది ఉన్నారా లేదా అని పరిశీలించారు. అలాగే రికార్డులను చూసి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రికి వచ్చిన రోగులకు అసౌకర్యం కలగకుండా చేయాలని, ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేనిచో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఆసుపత్రి నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పలు గిరిజన ప్రాంతాల్లోని పేదలకు అన్నదానం

**విశాలాంధ్ర-కావలి:** కావలి పట్టణం నివాసులు బూచి.శ్రీనివాసులు వారి సతీమణి బూచి.జయలక్ష్మమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో కుమారులు బూచి.మధుసూధన్ రావు,నాగరాజ రావులు,వారి కుటుంబ సభ్యులు గౌర్నిళ్ళ.క్రిష్ణయ్య,మేకా మహేష్ మరియు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.అలాగే మరో దాత బిట్రగుంట నివాసులు పాత్రికేయులు ప్రభావతి వారి నాన్న ప్రకాశం జిల్లా,ఆకుల అల్లూరు వాస్తవ్యులు,రిటైర్డ్ రైల్వే గ్రేడ్ వన్ ఆఫీసర్ కే శే ఎన్ ఆనందరావు 11 వ వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా కావలి పట్టణం పరిసర ప్రాంతమైన సర్వాయి పాలెం గిరిజన కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క సంస్థ ద్వారా బుడంగుంట కాలనీలోని పేదలకు అన్నదానం చేసిన బూచి.శ్రీనివాసులుకి వారి కుటుంబ సభ్యులు అందరికీ, మరియు సర్వాయి పాలెం గిరిజన కాలనీలోని పేదలకు అన్నదానం చేసిన పాత్రికేయుల ప్రభావతికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

## మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి హానికరం

### - లోక్ అదాలత్ మాల కొండారెడ్డి

**విశాలాంధ్ర-కావలి:** సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం మానవాళికి ప్రమాదకరమని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వినియోగ నిషేధ చట్టంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఎదగాలని కోరినారు సమాజంలో యువత నల్ల మందు గంజాయి బ్రౌన్ షుగర్ వంటి మత్తు పదార్థాలను సేవించడం వలన యువత నిర్వీర్యం అవుతుందని ఆవేద వ్యక్తం చేశారు వివేకానందుని బోధనల ప్రకారం ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన ఆరోగ్యవంతమైన యువత ఈ సమాజానికి అవసరమని పేర్కొన్నారు ఈ మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే దుష్ఫలితాలపై యువతకు అవగాహన పెంచాలని పౌరు సమాజాన్ని కోరినారు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు

## హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

### చుండి గ్రామంలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం:** ప్రజలనుమోసం చేయడంలోచంద్రబాబు నాయుడు కివెన్నతో పెట్టిన విద్య అని వలేటివారిపాలెం మండలఅధ్యక్షులు అనుమోలు లక్ష్మీ నరసింహం అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చెప్పిన మాటలన్నీ బూటకపు మాటలని మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీ నరసింహ, సర్పంచ్ ఇరపని సతీష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైకాపా పార్టీ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం చుండి గ్రామంలో బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసాలను గురించి తెలిపారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ఇలా పథకాల పేరుతో ప్రజలను మోసం చేశారని అన్నారు. 14 నెలల గడుస్తున్నా ఇప్పటికీ ఒక్క హామీ నెరవేర్చలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొట్టేళ్ళ కిష్టయ్య, ఇరపని అంజయ్య, గుత్తా గోపి, ప్రగడ సుధాకర్, పెయ్యల మల్లికార్జున, చెన్నబోయిన శ్రీను, చప్పిడి రాధాకృష్ణ, కామినేని నరసింహ, ముతకని రామాంజనేయులు,టెంకం ప్రసాద్, కుమ్మరి మాల్యాద్రి, నలబోతుల వెంకట్రావు, ఓబుల్ రెడ్డి, ఇరపని కిష్టయ్య, , ఇరపని పాపమ్మ, గౌరవంపు పద్మ, కందే రమాదేవి,గౌరవరపు నారాయణ, గంపాల అంజమ్మ,గోవిందమ్మ, చెంచు విజయ, కందే దనమ్మ, ఇరపని వరమ్మ,మీనుగ విజయ, మీనుగ చిట్టెమ్మ, మార్తాల శ్రీను, తాడిబోయిన గంగమ్మ, కందే పెద లక్ష్మి వైసీపీ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనధికారికంగా వెలుగులో విధులు నిర్వహిస్తున్న సిసి

**విశాలాంధ్ర- కలువాయి :** కలువాయి మండల మహిళా సమైక్య కార్యాలయం కలువాయి నందు సీసీగా విధులు నిర్వహిస్తున్న పుల్లయ్య అనే వ్యక్తి కి డిఆర్డిఏ అధికారులు అనంతసాగరం మండలం ఎఫ్ పి ఓ సి సి గా బదిలీ చేసి ఉన్నారు. అయితే కలువాయి లోని కొందరి సహకారంతో అనధికారికంగా చీపినాపీ క్లస్టర్ సీసీగా పుల్లయ్య విధులు నిర్వహిస్తూన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆరు నెలలుగా డిఆర్డిఏ అధికారులు సైతం అనంతసాగరం మండలంలో పనిచేయాలని తెలిపిన కలువాయి మండలంలోని విధులు కొనసాగిస్తూ అతను చేసినటువంటి అవినీతిని కప్పిపుచ్చుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. పెరంకొండ గ్రామం హెచ్చి నగదు లక్ష రూపాయల వరకు డ్రా చేసి స్వాహా చేసాడనే ఆరోపణలు ఉన్నాయి.అది కాక అతని సొంత గ్రామం బ్రాహ్మణపల్లి గ్రామం నందు గల గ్రూపు నందు శ్రీనిధి డ్రా చేసిన విషయాలు బయటకు రాకుండా ఉండేందుకు కలువాయి మండలంలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయం పై కలువాయి ఏ పి ఎం నీ విశాలాంధ్ర ప్రశ్నించగా సమాధానం దాటవేశారు.6 నెలల పాటు అనధికారికంగా కలువాయి మండలం లో పనిచేసిన కాలంలో లావాదేవీలపై విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు..ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని పొదుపు సిబ్బంది కోరుతున్నారు.

### డిఆర్డిఏ హెచ్ఆర్ కాజా రహమతుల్లా వివరణ :

అనంతసాగర్ మండలం ఎఫ్ పి ఓ సి సి గా పుల్లయ్య విధులు నిర్వహించాల్సి ఉంది. పుల్లయ్య జీతం కూడా అనంతసాగర్ మండలంలోని ఇవ్వడం జరుగుతుంది. కలువాయిలో పనిచేయడం తప్పు అని సి సి పుల్లయ్య కు తెలిజేసాం. పీడీ దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకుంటాం.

## ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు విజయప్రద శుభారంభం

**విశాలాంధ్ర- కందుకూరు:** విద్యారంభం అనేది ప్రతి విద్యార్థి జీవితంలో ప్రత్యేక ఘట్టం. ఆ ఘట్టాన్ని మరింత పవిత్రంగా మలిచేందుకు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం ఉదయం ఫస్ట్ ఇయర్ విద్యార్థుల శుభారంభ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో కళాశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణాన్ని తలపించింది. పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగి, నూతన విద్యార్థుల విద్యారంభానికి శుభకాంక్షల వేదికగా నిలిచింది.కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, విద్యార్థులు మా కళాశాలపై ఉంచిన విశ్వాసం మాకు బాధ్యతను గుర్తుచేస్తుంది. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే, మేము వారిని సాంకేతికంగా, కమ్యూనికేషన్ స్కిల్స్‌తో, ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో ఇండస్ట్రీకి తగిన నైపుణ్యాలతో తీర్చిదిద్దడమే. మా ప్రధాన లక్ష్యం విద్యార్థి భవిష్యత్తును బలంగా నిర్మించడమే" అని స్పష్టం చేశారు.ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ "ఇంజినీరింగ్ విద్యార్థి కళాశాలలో అడుగుపెట్టిన మొదటి రోజే మార్గదర్శకంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఇయర్ హెచ్.ఓ.డి డా. సూరియా షిహాబ్, ఏవో దాసరి కొండలరావు, సీనియర్ అధ్యాపకులు డా. జి. సురేష్, డా. కె. సింగయ్య, డా. శర్మ, డా. జి. ప్రసాద్, డా. శైలేష్ కుమార్, డా. షరీఫ్, డా. ఆశా మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు హిమ బిందు, సులోచన, మహబూబ్ బాషా, శ్రీనివాసులు, రజాక్, మయిమూనిసా పాల్గొన్నారు.పూజ అనంతరం అందరికీ ప్రత్యేక భోజన విందు ఏర్పాటు చేయగా, మధ్యాహ్నం నుంచి ఓరియెంటేషన్ సెషన్లు ప్రారంభమయ్యాయి. కొత్త విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాల్గొని, కాలేజీ జీవితం వైపు తొలి అడుగుల్ని ఉత్సాహభరితంగా వేసారు.

## అక్రమ చేపలను పట్టివేత

**విశాలాంధ్ర -కలువాయి:** చేపలు గుడ్డు దశలో ఉండటంతో జులై 1 నుండి ఆగష్టు 31 వరకు చేపలవేట నిషేధంలో వున్నా నిబంధనలను ఉల్లంగించి కొందరి చేపల వ్యాపారస్థుల అండదండలతో కొందరు మత్స్యకారులు కలువాయి మండలం దాచూరు గ్రామ సమీపంలో వున్న కండలేరు డ్యామ్ లో రాత్రి వేళలలో అక్రమంగా చేపలవేట సాగిస్తున్న నేపథ్యంలో. శుక్రవారం దాదాపు 500 కిలోల చేపలను బాక్స్ లలో ప్యాక్ చేసి బులరో వాహనంలో తరలించెందుకు రంగం సిద్ధం చేశారు.ఈ విషయాన్నీ తెలుసుకున్నటువంటి స్థానిక మత్స్యకారులు వాహనాన్ని అడ్డుకుని మత్స్యశాఖ ఏడీకి ఫోన్ చేసి జరిగిన సంఘటనను తెలుపగా వారిపై చెర్యలు తీసుకుంటామని తెలిపారు.అడ్డుకున్నటువంటి చాపల బాక్స్ లలో ఏడు బాక్స్‌లు రాపూరు మండలం, రేగడిపల్లి గ్రామానికి చెంది నగా స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. అనంతరం అక్కడికి చేరుకున్న మత్య శాఖ అధికారులు చేపలను వేలంపాట వేశారు.

## ముత్తుకూరు -గూడూరు బస్సు ప్రారంభం

**విశాలాంధ్ర- ముత్తుకూరు:** నేటి నుండి ముత్తుకూరు నుండి వయా గుమ్మల దిబ్బ నీదిగా గూడూరుకు ఆర్టీసీ బస్సును బిజెపి రాష్ట్ర నాయకులు, ముత్తుకూరు సాగునీటి సంఘం అధ్యక్షులు కాకుటూరు రవీందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు వేలపాటి సంపత్ కుమార్ రెడ్డి లు శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. విక్రమ సింహపురి ఆర్టీసీ రీజినల్ చైర్మన్ గారిని ఇటీవల తాము కలిసి ముత్తుకూరు నుండి గూడూరుకు గతంలో ఆర్టీసీ బస్సులు ఉండేవని అయితే కొంతకాలంగా వాటిని తొలగించడం జరిగిందని దీంతో ముత్తుకూరు నుండి గూడూరు కి వెళ్లాలంటే నెల్లూరుకు వెళ్లి అక్కడ నుండి గూడూరుకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని దీంతో ప్రయాణం ఆర్థిక భారంతో పాటు దూరం కూడా పెరుగుతోందని గతంలో మాదిరిగా ముత్తుకూరు నుండి గూడూరు బస్సు నేరుగా వేయాలని కోరడంతో ఆయన స్పందించి ముత్తుకూరు నుండి వయా గుమ్మల దెబ్బ చింతవరం మీదుగా గూడూరు బస్సును వేయడం జరిగిందని బిజెపి నాయకులు దీంతో ప్రయాణికులకు ఇబ్బందులేకుండా పోయిందని వార్తలు అలాగే సురేష్ రెడ్డి ఆర్టీసీ చైర్మన్ అయిన తర్వాత ఒక పర్యాయం ముత్తుకూరు బస్టాండ్ అని పరిశీలించడం జరిగిందని అయితే ఇక్కడ వసతులు సరిగా లేనందున స్పందించిన ఆయన తక్షణం బస్టాండ్ లో వసతులను మెరుగుపరచడమే కాకుండా బస్టాండ్కు పెయింటింగ్ వంటివి కూడా వేయించడం జరిగిందని వారు తెలిపారు. సురేష్ రెడ్డి ఆర్టీసీ అధికారులతో చర్చించి ఈ బస్సు వేయడం జరిగింది అని తెలిపారు. ఈపూరు శివ, సాయిరెడ్డి, విజయ్,శ్రవణ్, పవన్, భార్గవ్, వెంకటేష్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన నత్తా భాను ప్రకాష్

**విశాలాంధ్ర- కందుకూరు:** ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ నందు ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అరుదు గ్రూపు అయిన రక్తం అవసరం అయ్యి ఆ రక్తం దొరక్క గత కొన్ని రోజుల నుంచి సర్జరీ వాయిదా పడుతూ వస్తుంది. ఈ విషయం గురించి తెలుసుకున్న బ్లడ్ డొనార్స్ వాట్సాప్ గ్రూపు సభ్యుడు కందుకూరు పట్టణం ప్రశాంతి కాలనీకి చెందిన నత్తా భాను ప్రకాష్ వెంటనే స్పందించి కందుకూరు నుండి ఒంగోలు వెళ్లి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ భాను ప్రకాష్ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఏ సమయంలో అడిగినా ఎంత దూర మైనా వెళ్ళి రక్తదానం చేస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడారనీ సామాజిక బాధ్యతను అభినందించారు.

# ప్రభుత్వ భూమిలో పేదలకు పట్టాలు ఇవ్వాల్సిందే

## పంచాయతీ సమావేశంలో మెజారిటీ వార్డు మెంబర్లు తీర్మానం

**విశాలాంధ్ర- ముత్తుకూరు:** మండలంలోని దొరువుల పాలెం పంచాయతీ మిట్టపాలెం లో ఈపూరు బిట్ వన్ ఏ, ఎల్ పి. నెంబర్ 453 లోగల 1. 06 రోడ్డు పోరంబోకు విస్తీర్ణం నందు అర్హులైన పేదలైన వారికి గృహనివేసిన పట్టాలు ఇవ్వాలని పంచాయతీ సమావేశంలో మెజార్టీ వార్డు మెంబర్లు తీర్మానం చేశారు. శుక్రవారం పంచాయితీ కార్యాలయంలో సర్పంచి మిదురు సునంద అధ్యక్షతన, కార్యదర్శి ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ రోడ్డు పోరంబోకు స్థలంలో తమకు ఇంటిని వేసిన స్థలాలు ఇవ్వాలని అదే గ్రామానికి చెందిన దళితులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని, స్థానిక తహసిల్దార్ స్వప్న కలిసి గతంలో అర్జీలు ఇవ్వడం జరిగింది. అయితే ఆ భూమి తన పంట భూములకు పక్కనే ఉన్నందున, తమ భూముల్లోకి వెళ్లేందుకు దారిగా ఉపయోగ పడుతుందని ఆ స్థలంలో ఇంటిని వేసిన స్థలాలు ఇవ్వరాదంటూఅదే గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తాసిల్దార్ స్వప్నకు అర్జీలు ఇవ్వడం జరిగింది. దీంతో తాసిల్దార్ రోడ్డు పోరంబోకు స్థలం అయినందున పంచాయతీ తీర్మానం ఏ విధంగా ఇస్తే దానిని బట్టి తాను ఆ భూమిని ఏమి చేయాలన్నది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పడంతో పంచాయతీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. దీంతో మొత్తం 12 మంది ఉన్న వార్డు మెంబర్లు గాను పదిమంది ఆ భూమిని అర్హులైన పేదలకు ఇంటి ఎలివేషన్ స్థలాలుగా పంపిణీ చేయాలని, ఇద్దరు వార్డు మెంబర్లు మాత్రం చేయవద్దని తీర్మానం చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదిస్తూ సభను ముగించడం జరిగింది. ఈ తీర్మానంతో పోరంబోకు భూమి పక్కనే ఉన్న రైతులకు ఇప్పటివరకు పంచాయతీలో ఎదురులేని విధంగా చలాయించిన నాయకులు ఆ నాయకుడికి వ్యతిరేకంగా తీర్మానం చేయడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అలాగే గత 40 ఏళ్లుగా ఆ గ్రామంలో ఇవ్వని ఇంటిని వేసిన స్థలాలు ఇచ్చేందుకు మార్గం సుఖాంతం అలాగే పంచాయతీలు తిరుగులేని నాయకులకు ఎదిగిన వైసిపి నాయకులకు వ్యతిరేకంగా వార్డు మెంబర్లు చేయడం తో టిడిపికి బలం చేకూరినట్లు ఇదంతా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో చేయడం జరిగిందని స్థానిక టిడిపి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఉప సర్పంచ్ పత్తిరత్నయ్య, వార్డు మెంబర్లు, టిడిపి నాయకులు మునుకూరు మురళీధర్ రెడ్డి, మారం రెడ్డి విక్రం రెడ్డి, పేర్నేటి రామ్మోహన్ రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు

**విశాలాంధ్ర-మనుబోలు:** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మనుబోలు మండల వ్యాప్తంగా శుక్రవారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు మండల వ్యాప్తంగా నిర్వహించారు. ముఖ్యంగా మండల కేంద్రమైన మనుబోలులోని పోలేరమ్మ గుడి అంబేద్కర్ నగర్ లోని చెన్నకేశవ ఆలయం గంగమ్మ గుడి తదితర ఆలయాల్లో ఏకోవ జామున నుండి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు ఆలయాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా ఆలయాలు మహిళలతో కిటకిటలాడాయి. చెరుకుమూడి గురువింద, పూడి కొమ్మలపూడి, ముద్దుమూడి ,బండేపల్లి, మడమనూరు, వీరంపల్లి ,అక్కంపేట మండల వ్యాప్తంగా వరలక్ష్మి వ్రత వేడుకలు ఘనంగా జరిగాయి.

## రేవతి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారాయణ

**విశాలాంధ్ర-నెల్లూరు టౌన్:** టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శుక్రవారం పరామర్శించారు. తొలుత మంత్రి నారాయణ రేవతి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులతో పలు విషయాలు పై చర్చించారు. వాళ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఆయన వ్యక్తం చేశారు. రేవతి తల్లి లలితమ్మ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీలో ఆమె ఎల్లవేళలా శక్తి వంచన లేకుండా పనిచేస్తూ ఉందని అన్నారు. తమ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న వారికి, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## గంగా, కావేరి ఎక్స్‌ప్రెస్ రైల్లో పొగలు: తప్పిన పెను ప్రమాదం

**విశాలాంధ్ర:-మనుబోలు:** గంగా కావేరి ఎక్స్ప్రెస్ రైల్లో పొగలు వ్యాపించిన సంఘటన శుక్రవారం మనుబోలు రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకోంది,వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా మనుబోలు రైల్వే స్టేషన్ సమీపంలోని చెర్లోపల్లి రైల్వే గేట్ దగ్గర గంగా కావేరి ఎక్స్ప్రెస్ కు ప్రమాదం తప్పింది...ఇంజన్ పక్కనే ఉన్న భోగి దగ్గర ఒకసారిగా దట్టమైన పొగలు వ్యాపించాయి, గంగా కావేరి ఎక్స్ప్రెస్ చోప్రా నుండి చెన్నై వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది.ప్రయాణికులు ఇచ్చిన సమాచారంతో డ్రైవర్ అప్రమత్తమై రైలును నిలిపివేశారు.పొగలు రావడం భయాందోళనలకు గురైన ప్రయాణికులు భోగి నుండి బయటకు పరుగులు తీశారు.బ్రేక్స్ పట్టేయడంతో చక్రాల రాపిడితో పొగలు వచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న రైల్వే అధికారులు ఘటన స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టారు.సుమారు అరగంట పాటు రైలును నిలిపివేసి మరమ్మతుల అనంతరం చెన్నై పంపారు.

## ఆలయాల్లో వైభవంగా వరలక్ష్మివ్రతం

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరు మండలం లోని దేవాలయాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన క్షేత్రం నందు, రాపూరు లోని శ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప దేవాలయ నందు మూడ వ శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో ఉదయం గం.4 శ్రీ ఆదిలక్ష్మి అమ్మ వారికి అభిషేకం మరియు ఉదయం గం.10 లకు శ్రీ వారి నం దన వనం నందు సామూహిక కుం కుమార్చన ఆలయ ప్రధానార్చకు లు,వేదపండితుల మంత్రోచ్చర ణలతో మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారినిత్య న్నదాన పథకమునకు ఉదయగిరికి చెందినకప్పా పెంచలరాజు ధర్మపత్ని సరస్వతి గార్లు రూ. 1,23, 456/ ( అక్షరములు ఒక లక్ష ఇరువై మూడువేల నాలుగు వందల యా భై ఆరు రూపాయలు మాత్రమే) ఆలయ ఉపకమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ద్వారా అందజే యడం జరిగింది.వచ్చిన భక్తుల కు అన్ని సౌకర్యాలు కల్పించడం జరి గింది.రాపూరు లోని మద్దుల మడు గు సమీపంలో వెలసి యున్న శ్రీ మహావిష్ణువు శ్రీ అయ్యప్ప దేవా లయం సామూహిక వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమం అత్యంత వైభ వంగా వేదపండితులు రామానా దేశ్వర శర్మ వ్రత మహాత్యాన్ని తెలి యజేస్తూ భక్తులతో పూజాకార్యక్ర మం నిర్వహించారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

**విశాలాంధ్ర-కావలి:** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా కావలి గ్రామ దేవత కలుగోళ శంభావి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో జరుగుతున్న సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలను ఆయన తిలకించారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెం లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ ఆస్థానపీఠంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వృద్ధాశ్రమానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వృద్ధాశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆస్థాన పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య స్వామిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఆస్థాన పీఠంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. రాజువారి చింతలపాలెం కు చెందిన చేజర్ల కోటిలింగం - వెంకట శేషమ్మ దంపతుల కుమార్తె అపర్ణ నలుగు కార్యక్రమం రాజువారి చింతలపాలెంలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. రాజువారి చింతలపాలెం కు చెందిన పంకు తాతయ్య కుమారుడు మణిదీప్ ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం వారి నివాసానికి చేరుకొని మణిదీప్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కావలి రూరల్ మండలం రుద్రకోటలో భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులతో గ్రామం చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రిని కలిసిన ఇంటూరి

**విశాలాంధ్ర- కందుకూరు:** శుక్రవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాద పూర్వకంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు. ఈసందర్భంగా కందుకూరు నియోజక వర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి, వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రధానంగా%ొ.%కందుకూరుకు ఉత్తర బైపాస్ రోడ్డు నిర్మాణం,గతంలో సీఎం కందుకూరు పర్యటన సందర్భంగా మున్సిపాలిటీకి కేటాయించిన 50 కోట్ల నిధులు మరియు వాటి అభివృద్ధి పనుల గురించి,గుడ్లూరు మండలం చినలాటరిపి వద్ద హార్టికల్చర్ కాలేజీకి శాశ్వత భవనాల కోసం నిధులు మంజూరు,వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి %ొ% నిధులు మంజూరు చేయాలని నాగేశ్వరరావు విన్నవించారు. ముఖ్యమంత్రి స్పందించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని నాగేశ్వరరావు కు హామీ ఇచ్చారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332